# ముందుమాట

**1.** రాజ్యాంగంలోని 151వ అధికరణం కింద, రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించటం కోసం సామాన్య మరియు సామాజిక రంగాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖల కార్యకలాపాలపై ఈ ఆడిట్ నివేదికను రూపొందించటం జరిగింది.

**2.** ఈ నివేదికలో *సామాజిక భద్రతా పింఛను పథకాల అమలు* (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ); *ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలు* (గృహ నిర్మాణ శాఖ); *పౌర సరఫరాల శాఖ పనితీరు (వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాల శాఖ)* సమీక్షలు, ఇంకా *పాఠశాలల్లో మౌలిక వసతులు* (పాఠశాల విద్యా శాఖ), *ఇందిరా ఆవాస్ యోజన అమలు* (గృహ నిర్మాణ శాఖ)తో పాటు నియమాల పాటింపుపై మరో ఏడు ఆడిట్ పేరాలు ఉన్నాయి.

**3.** రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, స్థానిక సంస్థలు, ఆర్థిక రంగం, రెవెన్యూ రంగం, ప్రభుత్వ యాజమాన్య సంస్థలపై కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదికలను వేరు వేరుగా సమర్పించడం జరుగుతుంది.

**4.** 2012-13 సంవత్సరంలో నిర్వహించిన ఆడిట్‌లో వెల్లడైన అంశాలూ, అంతకుముందు సంవత్సరాల్లోనే ఆడిట్ దృష్టికి వచ్చి, గత నివేదికల్లో పొందుపరచని అంశాలూ ఈ నివేదికలో ఉన్నాయి; అంతేకాకుండా, 2012-13 తరువాతి కాలానికి సంబంధించిన అంశాలను కూడా అవసరమైన చోట్ల చేర్చటం జరిగింది. ప్రభుత్వ/ప్రభుత్వ శాఖల సమాధానాలు అందిన సందర్భాల్లో వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే ఈ నివేదికలోని అంశాలను ఖరారు చేయడమైంది.

**5.** భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్‌ను నిర్వహించడమైంది.

**6.** ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.